వీధి కుక్కల సమాచారం ఇవ్వండి

• కుక్కలపై ప్రజలకు అవగాహన కల్పించండి • మహిళా గ్రూపులకు అధికారుల సూచన



వీధి కుక్కల నియంత్రణపై మహిళా సమాఖ్యలకు అవగాహన కలిగిస్తున్న జీహెచ్‌ఎంసీ అధికారులు

బంజారాహిల్స్: వీధి కుక్కల దాడిలో ఇటీవల నాలుగేళ్ల బాలుడు మృతి చెందిన ఘటనలో జీహెచ్‌ఎంసీ అప్రమత్తమైంది. వీధి కుక్కల నుంచి ప్రజలను రక్షించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ముఖ్యంగా మహిళా సమాఖ్యలకు, మహిళా గ్రూపులకు వీధి కుక్కల నియంత్రణపై తగిన అవగాహన కలిగించే నిమిత్తం జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు.

- జీహెచ్‌ఎంసీ సర్కిల్–18 పరిధిలోని టౌన్‌లెవల్ ఫెడరేషన్, స్లమ్ లెవల్ ఫెడరేషన్, సభ్యురాళ్లతో శనివారం బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని జీహెచ్‌ఎంసీ సిటీ మేనేజర్స్ శిక్షణ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.
- జీహెచ్‌ఎంసీ యూసీడీ విభాగం పీఓ విజయలక్ష్మి, జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ జోన్ వెటర్నరీ డాక్టర్ మోహన్‌రెడ్డి, డీఎంసీ రజినీకాంత్‌రెడ్డి, యూసీడీ డీపీఓ బాలచంద్ర సుజన్ తదితరులతో జరిగిన ఈ సమావేశంలో సర్కిల్ పరిధిలోని 25 ఎస్‌ఎల్‌ఎఫ్‌లు పాల్గొన్నాయి.
- వీధి కుక్కల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలు త్వరలో సరఫరా చేస్తామని, వాటిని అన్ని పాఠశాలల్లో అందించాలని సూచించారు.
- వీధి కుక్కలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నెల రోజుల పాటు నిర్వహిస్తామని అధికారులు వెల్లడించారు.
- రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, ఎస్‌ఎల్‌ఎఫ్‌లు, టీఎల్‌ఎఫ్‌ల ద్వారా అవసరమైన చోట్ల వీధి కుక్కలకు ఆహారాన్ని అందించడం, వీధి కుక్కల సమాచారం అందించేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్ 040–21111111 ను వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.
- మహిళా గ్రూపులు, శానిటేషన్ వర్కర్లు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. త్వరలోనే శానిటేషన్ వర్కర్లకు వీధి కుక్కల బెడద నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఇస్తామని, వారు స్థానికులకు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లకు అవగాహన కలిగిస్తారన్నారు.
- వీధి కుక్కల దత్తత ద్వారా పెట్ ఓనర్‌షిప్‌ను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.
- కుక్క కాటుకు గురైన వెంటనే క్షతగాత్రుల వివరాలను ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌కు అందిస్తామని, ఆ సమాచారం ద్వారా ఆయా ప్రదేశాల్లోని కుక్కలకు స్టెరిలైజేషన్ చేస్తారన్నారు.
- వీధి కుక్కల పట్ల ఎలా ప్రవర్తించాలి అనే అంశాలపై అవగాహన కలిగించారు. ప్రధాన కూడళ్లలో బిల్‌బోర్డులు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.
- పిల్లలు బయటికి వెళ్లేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా మహిళా గ్రూపులు పని చేయాలన్నారు. గుంపుగా ఉన్న కుక్కల వద్దకు వెళ్లరాదన్నారు.
- కుక్కలను వెంట పడి తరమడం మంచిది కాదన్నారు. కుక్కల వైపు తీక్షణంగా చూస్తే అవి రెచ్చిపోయే ప్రమాదం కూడా ఉందన్నారు.

బాలాపుర బస్తీలో వీధి కుక్కల స్వైరవిహారం

పంజగుట్ట: ఎర్రమంజిల్ బాలాపుర బస్తీలో వీధికుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు తెలిపారు. కుక్కలు బస్తీల్లో తిరుగుతూ దారిన వచ్చిపోయే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకూ ఎంతో మందిని కరిచాయని, కుక్కలు ద్విచక్ర వాహనాల వెంట పడటంతో పలువురు వాహనదారులు అదుపు తప్పి కిందపడిపోయారని తెలిపారు. ఎర్రమంజిల్ స్కూల్ పరిసరాల్లో కుక్కలు తిష్టవేయడంతో పాఠశాలకు వచ్చిపోయే సమయాల్లో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. గతంలో ఎర్రమంజిల్ క్వార్టర్స్‌లో నివాసముండే వారు వీటికి ఆహారం పెట్టేవారని, ఇప్పుడు క్వార్టర్స్‌ను కూల్చివేయడంతో వాటికి ఆహారం దొరక్క, రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లేవారిపై దాడికి యత్నిస్తున్నాయన్నారు. జీహెచ్‌ఎంసీ వెటర్నరీ విభాగం అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని బాలాపుర బస్తీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కొత్త గ్రూపులు తయారు చేయాలి

జీహెచ్‌ఎంసీ సర్కిల్–18 టీఎల్‌ఎఫ్, ఎస్‌ఎల్‌ఎఫ్‌ల సమావేశంలో యూసీడీ విభాగం అధికారులు మహిళా గ్రూపులను మరింత చైతన్యపరిచే రీతిలో పలు ప్రణాళికలు రూపొందించారు. తీసుకుంటున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తే మరొకరికి రుణాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని వెల్లడించారు. కొత్త మహిళా గ్రూపులు ఏర్పాటు చేయాలని సూచించారు.

కుక్కల బెడదపై చర్యలు తీసుకుంటున్నాం

ఎమ్మెల్యే దానం

బంజారాహిల్స్: అంబర్‌పేటలో కుక్కల దాడిలో బాలుడు చనిపోయిన ఘటన తమను తీవ్రంగా కలిచి వేసిందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శనివారం ప్రతాప్‌నగర్‌లో కార్పొరేటర్లు మన్నె కవితారెడ్డి, వెల్దండ వెంకటేష్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కుక్కల బెడదను నివారించేందుకు ప్రభుత్వ పరంగా జీహెచ్‌ఎంసీ నుంచి ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. చికెన్ సెంటర్లు, మటన్ షాపులు, చెత్తకుప్పల వద్ద, కూరగాయలు, నాన్‌వెజ్ మార్కెట్ల వద్ద బహిరంగ ప్రదేశాల్లో మాంసం ముక్కలు వేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే అధికారులను ఆదేశించామన్నారు. జరిగిన ఘటనను రాజకీయం చేసేందుకు బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ఇది తగదన్నారు. బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు అండగా ఉంటామని ఘటన జరిగిన గంటల వ్యవధిలోనే మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. సమావేశంలో స్థానిక బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాములు చౌహాన్, నేతలు నల్ల శివ, యాకరి గణేష్, సురేష్, అశోక్ పాల్గొన్నారు.

‘ప్రజాస్వామ్య పరిరక్షణ పట్టని ప్రభుత్వాలు’

లక్డీకాపూల్ : ప్రభుత్వాలు తమ ఉనికిని కాపాడుకొనేందుకు వెంపర్లాడుతున్నాయి తప్ప ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని రక్షించే పనిలో లేవని దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ గెడ్డం విమర్శించారు. ఫలితంగా సమాజంలో హింస అనేక రూపాల్లో జరుగుతుందని ఆందోళన చెందారు. శనివారం స్థానిక అంబేడ్కర్ రిసోర్స్ సెంటర్‌లో జరిగినరాష్ట్ర మహాసభలో భాగంగా ‘దళిత స్త్రీల సాధికారత– సామాజిక ప్రగతి ’ అన్న అంశంపై జరిగిన సదస్సుకు ఆమె అధ్యక్షత వహించారు.

యూకేలో పెరుగుతున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

బంజారాహిల్స్: కరోనా తర్వాత ఏడాది విదేశాల్లో చదువుకునే వారి సంఖ్య కాస్త తగ్గినప్పటికీ గత సంవత్సరం నుంచి ఆ సంఖ్య రెట్టింపు అయిందని గ్లోబల్ ట్రీ ఫౌండర్ శ్రీకర్ ఆలపాటి అన్నారు. శనివారం గ్లోబల్ ట్రీ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని హయత్ ప్లేస్ హోటల్‌లో బిగ్‌బిని–2023 పేరుతో యూకే ఎడ్యుకేషన్ ఫెయిర్ ఏర్పాటు చేశారు. ఈ ఫెయిర్‌లో పెద్ద సంఖ్యలో నగరంలోని వివిధ కాలేజీలకు చెందిన యువత పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

వైద్య విద్యార్థినిని వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

లిబర్టీ: కాకతీయ మెడికల్ కాలేజీలో పీజీ చదువుతున్న ప్రీతి అనే విద్యార్థినిపై వేధింపులకు పాల్పడిన సీనియర్ విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రీతిని సీనియర్ విద్యార్థి వేధించడం వల్లే ఆత్మహత్యాయత్నం చేసిందన్నారు. వేధింపులకు పాల్పడిన విద్యార్థిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడంలో విఫలమైన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని అంజయ్య నాయక్ డిమాండ్ చేశారు.

క్లుప్తంగా

భవిష్యత్ బీఆర్‌ఎస్‌దే: దానం

వెంకటేశ్వరకాలనీ: అభివృద్ధి పథకాలతో ప్రజా సంక్షేమంలో దూసుకుపోతున్న బీఆర్‌ఎస్ పార్టీదే భవిష్యత్ అని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శనివారం వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని ప్రతాప్‌నగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ జెండాను ఆయన స్థానిక కార్పొరేటర్ మన్నె కవితారెడ్డితో కలిసి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కార్యకర్తలు అనవసరంగా ఇతర పార్టీల వైపు వెళ్లి భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దని సూచించారు. బస్తీలు, కాలనీలు బీఆర్‌ఎస్ పార్టీ హయాంలోనే ఎంతో అభివృద్ధి చెందాయని, ప్రతాప్‌నగర్ బస్తీలో 90 శాతానికి పైగా అభివృద్ధి పనులు పూర్తి చేసిన ఘనత తమదేనని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాములు చౌహాన్, నల్ల శివ, తదితరులు పాల్గొన్నారు.

‘బాధితులకు కోర్టు తప్పక న్యాయం చేస్తుంది’



విజయారెడ్డిని కలిసిన బాధితులు

పంజగుట్ట: ఎర్రమంజిల్‌లో ఇళ్లు కూల్చివేసిన ఘటనలో న్యాయస్థానం తప్పక న్యాయం చేస్తుందని టీపీసీసీ ప్రధానకార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి అన్నారు. బాధితులు హైకోర్టును ఆశ్రయించడంతో మార్చి 16వ తేదీ వరకు అక్కడ ఎలాంటి పనులు చేయరాదని ఆదేశిస్తూ స్టేటస్కో జారీ చేసింది. దీంతో బాధితులు శనివారం విజయారెడ్డిని కలిశారు. న్యాయస్థానం తప్పక మరోచోట ఆశ్రయం చూపిస్తుందన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

వెంగళరావునగర్: వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ కాలనీలో ఉన్న చిపోట్లే హైస్కూల్‌లో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. స్కూల్ చిన్నారులు తాము తయారు చేసిన వివిధ రకాల సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లను ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. చిన్నారులకు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఈ ప్రదర్శన ఎంతో దోహదం చేస్తుందని స్కూల్ ప్రిన్సిపాల్ శైలా స్వరాజ్ తెలిపారు.

‘రెయిన్ బో’లో కాక్లియర్ ఇంప్లాంట్ దినోత్సవం



వేడుకలను ప్రారంభిస్తున్న డాక్టర్ దినేష్‌కుమార్ చిర్ల

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నం .2లోని రెయిన్ బో చిల్డ్రన్స్ ఆస్పత్రిలో శనివారం కాక్లియర్ ఇంప్లాంట్ దినోత్సవాన్ని నిర్వహించారు. రెయిన్ బో ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ దినేష్‌కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లల్లో వినికిడి లోపాలను గుర్తించడంతో పాటు వాటి చికిత్సకు గల అవకాశాలపై సదస్సు నిర్వహించారు. పిల్లల్లో ప్రారంభ దశలోనే వినికిడి సమస్యను గుర్తిస్తే కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స ద్వారా పరిష్కరించవచ్చని డాక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. సదస్సులో వైద్యులు మౌనికారెడ్డి, మూర్తి, సత్యకిరణ్, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై వెంకటేశుడు



హనుమంత వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్‌లోని టీటీడీ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం శ్రీవారిని హనుమంత వాహనంపై, రాత్రి గజ వాహనంపై ఊరేగించారు. వాహన సేవలో నగర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు పాల్గొన్నారు. తిరువీధుల్లో స్వామివారు ఊరేగుతున్న అపురూప దృశ్యాలను తిలకించి పులకించిపోయారు. వేడుకల్లో భాగంగా ఉదయం సుప్రభాతం, తోమాల, అర్చన జరిగాయి.

నగరానికి దూరంగా డాగ్స్ పార్క్ ఏర్పాటు చేయాలి

వెంగళరావునగర్: నగరానికి దూరంగా డాగ్స్ పార్క్ ఏర్పాటు చేసి అక్కడకు శునకాలను తరలించాలని పలుకాలనీలకు చెందిన ప్రతినిధులు డిమాండ్ చేశారు. యూసుఫ్‌గూడ జీహెచ్‌ఎంసీ సర్కిల్–19 కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ, ప్రతిరోజు కుక్కలు దాడులు చేస్తున్నా జీహెచ్‌ఎంసీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఆయా కాలనీల ప్రతినిధుల సమస్యలను విన్న డీఎంసీ రమేష్ మాట్లాడుతూ, కుక్కల దాడుల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జీహెచ్‌ఎంసీ ఏఎంఓహెచ్ బిందు భార్గవి, ఏఎంసీ ప్రేమ్‌కుమార్, శానిటరీ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, ఆయా కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కుక్క కాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

వెంగళరావునగర్: చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపే సమయంలో కుక్క కాటుకు గురవకుండా తగిన రక్షణ కల్పించాలని స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్ అన్నారు. డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం వీధి కుక్కలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఏఎంఓహెచ్ బిందుభార్గవి, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు విజయ్‌కుమార్, పవన్ ముదిరాజ్, సత్యనారాయణ, పూజారి బాల్‌రాజు, జహంగీర్, ఆదిత్యా చౌదరి పాల్గొన్నారు.

ఘనంగా వాల్యుయర్స్ అసోసియేషన్ వార్షికోత్సవం

ఖైరతాబాద్: తెలంగాణ వాల్యుయర్స్ అసోసియేషన్ వార్షికోత్సవాన్ని శనివారం ఖైరతాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్యుయేషన్, నిర్మాణ రంగంలో నూతన మెళకువలు, వాల్యుయేషన్‌లోని సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి వంటి అంశాలపై సదస్సు నిర్వహించారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (రియల్ ఎస్టేట్ అండ్ హౌసింగ్ యూనిట్) డీజీఎం డి.రవీంద్ర జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి రోజూ 600 లోన్లు మంజూరు చేస్తుందని, ఇందులో వాల్యుయర్స్ పాత్ర ఎంతో కీలకమన్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ చైర్మన్ సి.శేఖర్‌రెడ్డి, తెలంగాణ వాల్యుయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భీంరావు జాలిగామ, తెలంగాణ వాల్యుయర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎంవీఎల్ ప్రసాద్, కనకారావు, సెక్రటరీ శ్రీధర్, జాయింట్ సెక్రటరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఐ విరాళంతో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం



బంజారాహిల్స్: బంజారాహిల్స్ సయ్యద్‌నగర్‌లో ఓ ప్రవాస భారతీయుడు (ఎన్‌ఆర్‌ఐ) ఇచ్చిన విరాళంతో అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణానికి శనివారం మున్సిపల్ పరిపాలనా విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ అర్వింద్ కుమార్,దాత గుజ్జుల రవీంద్రతో కలిసి భూమి పూజ చేశారు. జర్మనీలోని అట్లాస్ బర్డ్ నగర మేయర్‌గా పని చేసిన భద్రాచలానికి చెందిన రవీంద్ర గుజ్జుల ఇక్కడ అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణానికి నిధులు అందించారు. ఆయన తన భార్య గ్యాబి తో కలిసి భూమి పూజలో పాల్గొన్నారు. కాగా, రూ. 12 లక్షలతో 180 గజాల విస్తీర్ణంలో మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించనున్నారు. జిల్లా సంక్షేమాధికారి అక్కేశ్వర్‌రావు, జెడ్సీ రవికిరణ్ పాల్గొన్నారు.

టీవీ ప్రొడక్షన్ అసిస్టెంట్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

వెంగళరావునగర్: టీవీ ప్రొడక్షన్ అసిస్టెంట్స్ సేవలు వెలకట్టలేనివని ఎఫ్‌డీసీ చైర్మన్ అనిల్ కూర్మాచలం అన్నారు. టెలివిజన్ ప్రొడక్షన్ అసిస్టెంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు శనివారం వెంకటగిరి కార్యాలయంలో జరిగాయి. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరైన అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ, తన హయాంలోనే టీవీ నగర్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. తొలుత నూతన అధ్యక్షుడు పుట్టా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి శ్రీనాధు శ్రీనివాసరావు, ఇతర కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో టీవీ ఫెడరేషన్ అధ్యక్షుడు రాకేష్ (నాని), కార్యదర్శి పుట్టా విజయ్‌కుమార్, కోశాధికారి నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌన్సెలింగ్ సెంటర్‌ను ప్రారంభించాలని వినతి

బంజారాహిల్స్: వినియోగదారుల కౌన్సెలింగ్ సెంటర్‌ను తిరిగి ప్రారంభించాలని వినియోగదారుల హక్కుల సంస్థ ప్రతినిధులు శనివారం సివిల్ సప్లయ్ కమిషనర్ వి.అనిల్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామగిరి హరిబాబు మాట్లాడుతూ, కౌన్సెలింగ్ సెంటర్ అందుబాటులో ఉన్న సమయంలో పదుల సంఖ్యలో కేసులను విచారించి వినియోగదారులకు న్యాయం జరిగేలా చూసేవారని, ఇప్పుడు కౌన్సెలింగ్ సెంటర్‌ను మూసివేయడంతో బాధితులు కన్స్యూమర్ ఫోరం, వినియోగదారుల కోర్టుకు వెళ్లలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ ఎం. శ్రీకాంత్‌రెడ్డిని కలిసి జిల్లాల్లో తమ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. హక్కుల సంస్థ ప్రతినిధులు శివకుమార్, వల్లాల రవి, సెక్రటరీ బొడ్డుల నగేష్ కుమార్, మాతంగి సుగుణ రాజు తదితరులు పాల్గొన్నారు.

వియత్నాంలో పెట్టుబడులకు ఆహ్వానం

సాక్షి, సిటీబ్యూరో: వియత్నాంలో వాణిజ్యం, పెట్టుబడి అవకాశాలపై శనివారం రెడ్‌హిల్స్‌లోని తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఎఫ్‌టీసీసీఐ)లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. కార్యక్రమానికి 11 మంది సభ్యుల వియత్నాం ప్రతినిధి బృందం హాజరైంది. ఐటీ, వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, హెల్త్‌కేర్, తదితర రంగాల్లో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు కోరింది. వియాత్నంలోని వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు, టియన్ గియాంగ్, బిన్ దిన్, బారియా వుంగ్ టౌ ప్రావిన్సులు, హోచిమిన్ ప్రావిన్స్, నగరాలకు చెందిన అధికారులు ఈ బృందంలో ఉన్నారు. వియత్నంలోని భారత రాయబార కార్యాలయంలో వాణిజ్య విభాగం, కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియాలో విధులు నిర్వహిస్తున్న బుయి అన్హ్ తువాన్ ఈ బృందానికి ప్రాతినిధ్యం వహించారు.ఎఫ్‌టీసీసీఐ సీఈఓ ఖ్యాతి నరవాణే, అధ్యక్షుడు అనిల్ అగర్వాల్, హైదరాబాద్ రీజనల్ పాస్‌పోర్టు అధికారి దాసరి బాలయ్య, ఎఫ్‌టీసీసీఐ ఉపాధ్యక్షుడు సురేష్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు.

100 కేజీల బంగారం చోరీకి గురైందని ఫిర్యాదు

బంజారాహిల్స్: తమ కార్యాలయంలోని వంద కేజీల బంగారం చోరీకి గురైందని హీరా గ్రూప్ కంపెనీస్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ రాజశేఖర్ రెడ్డి హీరా గ్రూప్ కంపెనీస్ సీఈవో నవ్‌హీరా షేక్ తరఫున శనివారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నెం. 86 లోని భవనంలో హీరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కొనసాగుతున్నాయని 2016లో నవ్‌హీరా షేక్ వంద కేజీల బంగారం, రూ.10 లక్షల నగదు లాకర్‌లో భద్రపరిచారని, 2021 మార్చిలో నవ్‌హీరా షేక్ ఆఫీసుకు వెళ్లి చూడగా లాకర్‌లో ఉండాల్సిన బంగారం కనిపించలేదన్నారు. ఈ ఘటనపై కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. కోర్టు ఆదేశాల మేరకు కేసు నమోదు చేయాల్సిందిగా బంజారాహిల్స్ పోలీసులను ఆదేశించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అదానీపై ఈడీ, సీబీఐతో విచారణ చేయించండి: గజ్జెల

పంజగుట్ట: ప్రధాని నరేంద్ర మోదీ ముందుగా అదానీపై ఈడీ, సీబీఐ, ఐటీతో విచారణ చేయించి తర్వాత వేరే వారిపై చేయించాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం డిమాండ్ చేశారు. శనివారం ఆయన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఓరుగంటి వెంకటేశం గౌడ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. 2013లో అదానీ ఆస్తులు 900 కోట్లు ఉంటే, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ధనికుల జాబితాలో 3వ స్థానానికి వెళ్లాడని, అలాంటి వారిపై దాడులు చేయకుండా..వందల కోట్లు ఉన్న ఎలాంటి తప్పులు చేయనివారిపై దాడులు చేయించడం సరికాదన్నారు. మెడికల్ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యా యత్నం బాధాకరమని, ఈ ఘటనను కూడా రాజకీయం చేయాలని బీజేపీ నాయకులు చూడటం నీచమైన చర్యల అని అన్నారు. సమావేశంలో డాక్టర్ సంజీవ్ నాయక్, రవీందర్ నాయక్ పాల్గొన్నారు.

సౌత్ ఇండియా లెవెల్ బాడీ బిల్డింగ్ పోటీలు



విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

పంజగుట్ట: తెలంగాణ బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడలోని జయా గార్డెన్స్‌లో స్టీల్‌మెన్ క్లాసిక్ సౌత్ ఇండియా లెవెల్ బాడీ బిల్డింగ్ పోటీలు జరిగాయి. ఐదు రాష్ట్రాల నుంచి 300లకు పైగా బాడీబిల్డర్లు ఈ పోటీల్లో పాల్గొని మ్యూజిక్‌కు అనుగుణంగా విన్యాసాలు చేస్తూ తమ బాడీని ప్రదర్శించారు. సోమాజిగూడ మాజీ కార్పొరేటర్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎ.మహేష్ యాదవ్ సహకారంతో మిస్టర్ ఇండియా శివ, ఆర్.ఎస్.రాహుల్‌లు ఈ కార్యక్రమం నిర్వహించారు. బాడీబిల్డింగ్, క్లాసిక్ ఫిజిక్, మెన్స్ ఫిజిక్, జూనియర్ మెన్స్ ఫిజిక్, క్లాసిక్ ఫిజిక్ ఐదు విభాగాల్లో పోటీలు నిర్వహించి మొదటి, రెండవ, మూడవ బహుమతులు, నగదు పురస్కారం అందించారు. ఈ పోటీలు చూసేందుకు పెద్ద సంఖ్యలో జనం హాజరయ్యారు.

న్యాయవాది ఇంటి కబ్జాకు యత్నం

• అర్ధరాత్రి 70 మంది రౌడీలు ఇంట్లోకి చొరబడి బీభత్సం
• నిందితుల్లో కొందరి అరెస్టు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ రోడ్ నం. 5లోని ఉమెన్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో నివసిస్తున్న సుప్రీం కోర్టు న్యాయవాది విశ్వనాథరెడ్డి ఇంట్లోకి శుక్రవారం అర్ధరాత్రి 70 మంది భూకబ్జాదారులు, రౌడీలు చొరబడి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసి ఇంటిని కబ్జా చేసేందుకు యత్నించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఉమెన్ కో–ఆపరేటివ్ సొసైటీ ప్లాట్ నం.85, 86లో వెయ్యి గజాల స్థలం 1990 నుంచి సుప్రీం కోర్టు న్యాయవాది విశ్వనాథరెడ్డి, ఆయన భార్య సురేఖా రెడ్డి ముదిగంటి ఆధీనంలో ఉంది. ఇందులో ఇల్లు కట్టుకొని కొడుకు భరత సింహారెడ్డితో కలిసి ఉంటున్నారు. ప్రభుత్వానికి క్రమబద్ధీకరణ కోసం కూడా దరఖాస్తు చేసుకొని ఫీజు చెల్లించారు. అయితే పరమేశ్వర్‌రామ్ అనే విశ్రాంత గ్రూప్–1 అధికారి ఈ స్థలం తనదేనంటూ వాదిస్తూ అదే ప్రాంతంలో ఉండే ప్లాట్ నంబర్ 91కి చెందిన పత్రాలతో విశ్వనాథ్‌రెడ్డి ప్లాట్‌ను మరొకరికి డెవలప్‌మెంట్ అగ్రిమెంట్‌కు రూ.15 లక్షలు తీసుకొని ఇచ్చాడు. దీంతో సదరు వ్యక్తి అర్ధరాత్రి 70 మంది గూండాలను తీసుకొని కర్రలు, రాడ్లతో బీభత్సం సృష్టించి కారంపొడి పొట్లాలు చల్లుతూ వీరంగం సృష్టించాడు. దీంతో తీవ్ర భయభ్రాంతులకు గురైన వాచ్‌మెన్‌తో పాటు విశ్వనాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులు అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో డయల్ 100కు కాల్ చేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులను చూసి రౌడీల్లో కొందరు పారిపోగా, మరికొందరిని అదుపులోకి తీసుకొని విచారించారు. శనివారం బంజారాహిల్స్ ఏసీపీ శ్రీధర్, సీఐ రాజశేఖర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. నిందితులపై క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక సాయం అందజేత

బంజారాహిల్స్: అంబర్‌పేటలో కుక్కల దాడిలో మరణించిన నాలుగేళ్ల బాలుడు ప్రమోద్ కుటుంబానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు డాక్టర్ దిడ్డి సుధాకర్ రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. బాలుడి తండ్రి గంగాధర్ సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తుండగా, తల్లి జనప్రియ ఇళ్లలో పని చేస్తున్నది. కొడుకు మృతిని తట్టుకోలేక అపస్మారక స్థితిలోకి వెళ్లిన తల్లి కమలాపురి కాలనీలోని తన్వీర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నదని, ఈ పేద కుటుంబానికి దాతలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని దిడ్డి సుధాకర్ కోరారు. సాయం చేయదలచిన వారు బాలుడి తండ్రి గంగాధర్‌ను సంప్రదించాలన్నారు.

క్లుప్తంగా

భవిష్యత్ బీఆర్ఎస్‌దే: దానం

వెంకటేశ్వరకాలనీ: అభివృద్ధి పథకాలతో ప్రజా సంక్షేమంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ పార్టీదే భవిష్యత్ అని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శనివారం వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని ప్రతాప్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆయన స్థానిక కార్పొరేటర్ మన్నె కవితారెడ్డితో కలిసి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కార్యకర్తలు అనవసరంగా ఇతర పార్టీల వైపు వెళ్లి భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దని సూచించారు. బస్తీలు, కాలనీలు బీఆర్ఎస్ పార్టీ హయాంలోనే ఎంతో అభివృద్ధి చెందాయని, ప్రతాప్‌నగర్ బస్తీలో 90 శాతానికి పైగా అభివృద్ధి పనులు పూర్తి చేసిన ఘనత తమదేనని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాములు చౌహాన్, నల్ల శివ, తదితరులు పాల్గొన్నారు.

'బాధితులకు కోర్టు తప్పక న్యాయం చేస్తుంది'



విజయారెడ్డిని కలిసిన బాధితులు

పంజగుట్ట: ఎర్రమంజిల్‌లో ఇళ్లు కూల్చివేసిన ఘటనలో న్యాయస్థానం తప్పక న్యాయం చేస్తుందని టీపీసీసీ ప్రధానకార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి అన్నారు. బాధితులు హైకోర్టును ఆశ్రయించడంతో మార్చి 16వ తేదీ వరకు అక్కడ ఎలాంటి పనులు చేయరాదని ఆదేశిస్తూ స్టేటస్కో జారీ చేసింది. దీంతో బాధితులు శనివారం విజయారెడ్డిని కలిశారు. న్యాయస్థానం తప్పక మరోచోట ఆశ్రయం చూపిస్తుందన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

వెంగళరావునగర్: వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ కాలనీలో ఉన్న చిపోట్లే హైస్కూల్‌లో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. స్కూల్ చిన్నారులు తాము తయారు చేసిన వివిధ రకాల సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లను ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. చిన్నారులకు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఈ ప్రదర్శన ఎంతో దోహదం చేస్తుందని స్కూల్ ప్రిన్సిపాల్ శైలా స్వరాజ్ తెలిపారు.

'రెయిన్ బో'లో కాక్లియర్ ఇంప్లాంట్ దినోత్సవం



వేడుకలను ప్రారంభిస్తున్న డాక్టర్ దినేష్‌కుమార్ చిర్ల

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నం.2లోని రెయిన్ బో చిల్డ్రన్స్ ఆస్పత్రిలో శనివారం కాక్లియర్ ఇంప్లాంట్ దినోత్సవాన్ని నిర్వహించారు. రెయిన్ బో ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ దినేష్‌కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లల్లో వినికిడి లోపాలను గుర్తించడంతో పాటు వాటి చికిత్సకు గల అవకాశాలపై సదస్సు నిర్వహించారు. పిల్లల్లో ప్రారంభ దశలోనే వినికిడి సమస్యను గుర్తిస్తే కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స ద్వారా పరిష్కరించవచ్చని డాక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. సదస్సులో వైద్యులు మానికారెడ్డి, మూర్తి, సత్యకిరణ్, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై వెంకటేశుడు



హనుమంత వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్‌లోని టీటీడీ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం శ్రీవారిని హనుమంత వాహనంపై, రాత్రి గజ వాహనంపై ఊరేగించారు. వాహన సేవలో నగర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు పాల్గొన్నారు. తిరువీధుల్లో స్వామివారు ఊరేగుతున్న అపురూప దృశ్యాలను తిలకించి పులకించిపోయారు. వేడుకల్లో భాగంగా ఉదయం సుప్రభాతం, తోమాల, అర్చన జరిగాయి.

వీధి కుక్కల సమాచారం ఇవ్వండి

● కుక్కలపై ప్రజలకు అవగాహన కల్పించండి ● మహిళా గ్రూపులకు అధికారుల సూచన



వీధి కుక్కల నియంత్రణపై మహిళా సమాఖ్యలకు అవగాహన కలిగిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు

బంజారాహిల్స్: వీధి కుక్కల దాడిలో ఇటీవల నాలుగేళ్ల బాలుడు మృతి చెందిన ఘటనలో జీహెచ్ఎంసీ అప్రమత్తమైంది. వీధి కుక్కల నుంచి ప్రజలను రక్షించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ముఖ్యంగా మహిళా సమాఖ్యలకు, మహిళా గ్రూపులకు వీధి కుక్కల నియంత్రణపై తగిన అవగాహన కలిగించే నిమిత్తం జీహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు.

- జీహెచ్ఎంసీ సర్కిల్–18 పరిధిలోని టౌన్‌లెవల్ ఫెడరేషన్, స్లమ్ లెవల్ ఫెడరేషన్, సభ్యురాళ్లతో శనివారం బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని జీహెచ్ఎంసీ సిటీ మేనేజర్స్ శిక్షణ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.
- జీహెచ్ఎంసీ యూసీడీ విభాగం పీఓ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ వెటర్నరీ డాక్టర్ మోహన్‌రెడ్డి, డీఎంసీ రజినీకాంత్‌రెడ్డి, యూసీడీ డీపీఓ బాలచంద్ర సుజన్ తదితరులతో జరిగిన ఈ సమావేశంలో సర్కిల్ పరిధిలోని 25 ఎస్ఎల్ఎఫ్‌లు పాల్గొన్నాయి.
- వీధి కుక్కల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలు త్వరలో సరఫరా చేస్తామని, వాటిని అన్ని పాఠశాలల్లో అందించాలని సూచించారు.
- వీధి కుక్కలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నెల రోజుల పాటు నిర్వహిస్తామని అధికారులు వెల్లడించారు.
- రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, ఎస్ఎల్ఎఫ్‌లు, టీఎల్ఎఫ్‌ల ద్వారా అవసరమైన చోట్ల వీధి కుక్కలకు ఆహారాన్ని అందించడం, వీధి కుక్కల సమాచారం అందించేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్ 040–21111111 ను వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.
- మహిళా గ్రూపులు, శానిటేషన్ వర్కర్లు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. త్వరలోనే శానిటేషన్ వర్కర్లకు వీధి కుక్కల బెడద నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఇస్తామని, వారు స్థానికులకు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లకు అవగాహన కలిగిస్తారన్నారు.
- వీధి కుక్కల దత్తత ద్వారా పెట్ ఓనర్‌షిప్‌ను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.
- కుక్క కాటుకు గురైన వెంటనే క్షతగాత్రుల వివరాలను ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌కు అందిస్తామని, ఆ సమాచారం ద్వారా ఆయా ప్రదేశాల్లోని కుక్కలకు స్టెరిలైజేషన్ చేస్తారన్నారు.
- వీధి కుక్కల పట్ల ఎలా ప్రవర్తించాలి అనే అంశాలపై అవగాహన కలిగించారు. ప్రధాన కూడళ్లలో బిల్‌బోర్డులు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.
- పిల్లలు బయటికి వెళ్లేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా మహిళా గ్రూపులు పని చేయాలన్నారు. గుంపుగా ఉన్న కుక్కల వద్దకు వెళ్లరాదన్నారు.
- కుక్కలను వెంట పడి తరమడం మంచిది కాదన్నారు. కుక్కల వైపు తీక్షణంగా చూస్తే అవి రెచ్చిపోయే ప్రమాదం కూడా ఉందన్నారు.

బాలాపుర బస్తీలో వీధి కుక్కల స్వైరవిహారం

పంజగుట్ట: ఎర్రమంజిల్ బాలాపుర బస్తీలో వీధికుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు తెలిపారు. కుక్కలు బస్తీల్లో తిరుగుతూ దారిన వచ్చిపోయే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకూ ఎంతో మందిని కరిచాయని, కుక్కలు ద్విచక్ర వాహనాల వెంట పడటంతో పలువురు వాహనదారులు అదుపు తప్పి కిందపడిపోయారని తెలిపారు. ఎర్రమంజిల్ స్కూల్ పరిసరాల్లో కుక్కలు తిష్టవేయడంతో పాఠశాలకు వచ్చిపోయే సమయాల్లో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. గతంలో ఎర్రమంజిల్ క్వార్టర్స్‌లో నివాసముండే వారు వీటికి ఆహారం పెట్టేవారని, ఇప్పుడు క్వార్టర్స్‌ను కూల్చివేయడంతో వాటికి ఆహారం దొరక్క రోడ్లపై నడుచుకుంటూ వెళ్లేవారిపై దాడికి యత్నిస్తున్నాయన్నారు. జీహెచ్ఎంసీ వెటర్నరీ విభాగం అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని బాలాపుర బస్తీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కొత్త గ్రూపులు తయారు చేయాలి

జీహెచ్ఎంసీ సర్కిల్–18 టీఎల్ఎఫ్, ఎస్ఎల్ఎఫ్‌ల సమావేశంలో యూసీడీ విభాగం అధికారులు మహిళా గ్రూపులను మరింత చైతన్యపరిచే రీతిలో పలు ప్రణాళికలు రూపొందించారు. తీసుకుంటున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తే మరొకరికి రుణాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని వెల్లడించారు. కొత్త మహిళా గ్రూపులు ఏర్పాటు చేయాలని సూచించారు.

కుక్కల బెడదపై చర్యలు తీసుకుంటున్నాం

ఎమ్మెల్యే దానం

బంజారాహిల్స్: అంబర్‌పేటలో కుక్కల దాడిలో బాలుడు చనిపోయిన ఘటన తమను తీవ్రంగా కలిచి వేసిందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శనివారం ప్రతాప్‌నగర్‌లో కార్పొరేటర్లు మన్నె కవితారెడ్డి, వెల్దండ వెంకటేష్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కుక్కల బెడదను నివారించేందుకు ప్రభుత్వ పరంగా జీహెచ్ఎంసీ నుంచి ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. చికెన్ సెంటర్లు, మటన్ షాపులు, చెత్తకుప్పల వద్ద, కూరగాయలు, నాన్‌వెజ్ మార్కెట్ల వద్ద బహిరంగ ప్రదేశాల్లో మాంసం ముక్కలు వేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే అధికారులను ఆదేశించామన్నారు. జరిగిన ఘటనను రాజకీయం చేసేందుకు బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ఇది తగదన్నారు. బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు అండగా ఉంటామని ఘటన జరిగిన గంటల వ్యవధిలోనే మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. సమావేశంలో స్థానిక బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాములు చౌహాన్, నేతలు నల్ల శివ, యాకరి గణేష్, సురేష్, అశోక్ పాల్గొన్నారు.

'ప్రజాస్వామ్య పరిరక్షణ పట్టని ప్రభుత్వాలు'

లక్డీకాపూల్ : ప్రభుత్వాలు తమ ఉనికిని కాపాడుకొనేందుకు వెంపర్లాడుతున్నాయి తప్ప ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని రక్షించే పనిలో లేవని దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ గెడ్డం విమర్శించారు. ఫలితంగా సమాజంలో హింస అనేక రూపాల్లో జరుగుతుందని ఆందోళన చెందారు. శనివారం స్థానిక అంబేడ్కర్ రిసోర్స్ సెంటర్‌లో జరిగినరాష్ట్ర మహాసభలో భాగంగా 'దళిత స్త్రీల సాధికారత– సామాజిక ప్రగతి ' అన్న అంశంపై జరిగిన సదస్సుకు ఆమె అధ్యక్షత వహించారు.

యూకేలో పెరుగుతున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

బంజారాహిల్స్: కరోనా తర్వాత ఏడాది విదేశాల్లో చదువుకునే వారి సంఖ్య కాస్త తగ్గినప్పటికీ గత సంవత్సరం నుంచి ఆ సంఖ్య రెట్టింపు అయిందని గ్లోబల్ ట్రీ ఫౌండర్ శ్రీకర్ ఆలపాటి అన్నారు. శనివారం గ్లోబల్ ట్రీ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని హయత్ ప్లేస్ హోటల్‌లో బిగ్‌బిని–2023 పేరుతో యూకే ఎడ్యుకేషన్ ఫెయిర్ ఏర్పాటు చేశారు. ఈ ఫెయిర్‌లో పెద్ద సంఖ్యలో నగరంలోని వివిధ కాలేజీలకు చెందిన యువత పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

వైద్య విద్యార్థినిని వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

లిబర్టీ: కాకతీయ మెడికల్ కాలేజీలో పీజీ చదువుతున్న ప్రీతి అనే విద్యార్థినిపై వేధింపులకు పాల్పడిన సీనియర్ విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రీతిని సీనియర్ విద్యార్థి వేధించడం వల్లే ఆత్మహత్యాయత్నం చేసిందన్నారు. వేధింపులకు పాల్పడిన విద్యార్థిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడంలో విఫలమైన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని అంజయ్య నాయక్ డిమాండ్ చేశారు.

నగరానికి దూరంగా డాగ్స్ పార్క్ ఏర్పాటు చేయాలి

వెంగళరావునగర్: నగరానికి దూరంగా డాగ్స్ పార్క్ ఏర్పాటు చేసి అక్కడకు శునకాలను తరలించాలని పలుకాలనీలకు చెందిన ప్రతినిధులు డిమాండ్ చేశారు. యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ సర్కిల్–19 కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ, ప్రతిరోజు కుక్కలు దాడులు చేస్తున్నా జీహెచ్ఎంసీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఆయా కాలనీల ప్రతినిధుల సమస్యలను విన్న డీఎంసీ రమేష్ మాట్లాడుతూ, కుక్కల దాడుల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జీహెచ్ఎంసీ ఏఎంఓహెచ్ బిందు భార్గవి, ఏఎంసీ ప్రేమ్‌కుమార్, శానిటరీ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, ఆయా కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కుక్క కాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

వెంగళరావునగర్: చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపే సమయంలో కుక్క కాటుకు గురవకుండా తగిన రక్షణ కల్పించాలని స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్ అన్నారు. డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం వీధి కుక్కలపై నిర్వహించి అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఏఎంఓహెచ్ బిందుభార్గవి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయ్‌కుమార్, పవన్ ముదిరాజ్, సత్యనారాయణ, పూజారి బాల్‌రాజు, జహంగీర్, ఆదిత్యా చౌదరి పాల్గొన్నారు.

ఘనంగా వాల్యుయర్స్ అసోసియేషన్ వార్షికోత్సవం

ఖైరతాబాద్: తెలంగాణ వాల్యుయర్స్ అసోసియేషన్ వార్షికోత్సవాన్ని శనివారం ఖైరతాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్యుయేషన్, నిర్మాణ రంగంలో నూతన మెళకువలు, వాల్యుయేషన్‌లోని సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి వంటి అంశాలపై సదస్సు నిర్వహించారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (రియల్ ఎస్టేట్ అండ్ హౌసింగ్ యూనిట్) డీజీఎం డి.రవీంద్ర జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి రోజూ 600 లోన్లు మంజూరు చేస్తుందని, ఇందులో వాల్యుయర్స్ పాత్ర ఎంతో కీలకమన్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ చైర్మన్ సి.శేఖర్‌రెడ్డి, తెలంగాణ వాల్యుయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భీంరావు జాలిగామ, తెలంగాణ వాల్యుయర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎంవీఎల్ ప్రసాద్, కనకారావు, సెక్రటరీ శ్రీధర్, జాయింట్ సెక్రటరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐ విరాళంతో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం



బంజారాహిల్స్: బంజారాహిల్స్ సయ్యద్‌నగర్‌లో ఓ ప్రవాస భారతీయుడు (ఎన్ఆర్ఐ) ఇచ్చిన విరాళంతో అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణానికి శనివారం మున్సిపల్ పరిపాలనా విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ అర్వింద్ కుమార్,దాత గుజ్జుల రవీంద్రతో కలిసి భూమి పూజ చేశారు. జర్మనీలోని అట్లాస్ బర్గ్ నగర మేయర్‌గా పని చేసిన భద్రాచలానికి చెందిన రవీంద్ర గుజ్జుల ఇక్కడ అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణానికి నిధులు అందించారు. ఆయన తన భార్య గ్యాబి తో కలిసి భూమి పూజలో పాల్గొన్నారు. కాగా, రూ. 12 లక్షలతో 180 గజాల విస్తీర్ణంలో మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించనున్నారు. జిల్లా సంక్షేమాధికారి అక్కేశ్వర్‌రావు, జెడ్పీ రవికిరణ్ పాల్గొన్నారు.

టీవీ ప్రొడక్షన్ అసిస్టెంట్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

వెంగళరావునగర్: టీవీ ప్రొడక్షన్ అసిస్టెంట్స్ సేవలు వెలకట్టలేనివని ఎఫ్‌డీసీ చైర్మన్ అనిల్ కూర్మాచలం అన్నారు. టెలివిజన్ ప్రొడక్షన్ అసిస్టెంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు శనివారం వెంకటగిరి కార్యాలయంలో జరిగాయి. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరైన అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ, తన హయాంలోనే టీవీ నగర్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. తొలుత నూతన అధ్యక్షుడు పుట్టా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి శ్రీనాధు శ్రీనివాసరావు, ఇతర కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో టీవీ ఫెడరేషన్ అధ్యక్షుడు రాకేష్ (నాని), కార్యదర్శి పుట్టా విజయ్‌కుమార్, కోశాధికారి నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌన్సెలింగ్ సెంటర్‌ను ప్రారంభించాలని వినతి

బంజారాహిల్స్: వినియోగదారుల కౌన్సెలింగ్ సెంటర్‌ను తిరిగి ప్రారంభించాలని వినియోగదారుల హక్కుల సంస్థ ప్రతినిధులు శనివారం సివిల్ సప్లయ్ కమిషనర్ వి.అనిల్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామగిరి హరిబాబు మాట్లాడుతూ, కౌన్సెలింగ్ సెంటర్ అందుబాటులో ఉన్న సమయంలో పదుల సంఖ్యలో కేసులను విచారించి వినియోగదారులకు న్యాయం జరిగేలా చూసేవారని, ఇప్పుడు కౌన్సెలింగ్ సెంటర్‌ను మూసివేయడంతో బాధితులు కన్స్యూమర్ ఫోరం, వినియోగదారుల కోర్టుకు వెళ్లలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ ఎం. శ్రీకాంత్‌రెడ్డిని కలిసి జిల్లాల్లో తమ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. హక్కుల సంస్థ ప్రతినిధులు శివకుమార్, వల్లాల రవి, సెక్రటరీ బొద్దుల నగేష్ కుమార్, మాతంగి సుగుణ రాజు తదితరులు పాల్గొన్నారు.

వియత్నాంలో పెట్టుబడులకు ఆహ్వానం

సాక్షి, సిటీబ్యూరో: వియత్నాంలో వాణిజ్యం, పెట్టుబడి అవకాశాలపై శనివారం రెడ్‌హిల్స్‌లోని తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఎఫ్‌టీసీసీఐ)లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. కార్యక్రమానికి 11 మంది సభ్యుల వియత్నాం ప్రతినిధి బృందం హాజరైంది. ఐటీ, వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, హెల్త్‌కేర్, తదితర రంగాల్లో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు కోరింది. వియత్నంలోని వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు, టియన్ గియాంగ్, బిన్ దిన్, బారియా వుంగ్ టౌ ప్రావిన్సులు, హోచిమిన్ ప్రావిన్స్, నగరాలకు చెందిన అధికారులు ఈ బృందంలో ఉన్నారు. వియత్నంలోని భారత రాయబార కార్యాలయంలో వాణిజ్య విభాగం, కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియాలో విధులు నిర్వహిస్తున్న బుయి అన్హ్ తువాన్ ఈ బృందానికి ప్రాతినిధ్యం వహించారు.ఎఫ్‌టీసీసీఐ సీఈఓ ఖ్యాతి నరవాణే, అధ్యక్షుడు అనిల్ అగర్వాల్, హైదరాబాద్ రీజనల్ పాస్‌పోర్టు అధికారి దాసరి బాలయ్య, ఎఫ్‌టీసీసీఐ ఉపాధ్యక్షుడు సురేష్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు.

100 కేజీల బంగారం చోరీకి గురైందని ఫిర్యాదు

బంజారాహిల్స్: తమ కార్యాలయంలోని వంద కేజీల బంగారం చోరీకి గురైందని హీరా గ్రూప్ కంపెనీస్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ రాజశేఖర్ రెడ్డి హీరా గ్రూప్ కంపెనీస్ సీఈవో నవ్‌హీరా షేక్ తరపున శనివారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నెం. 86 లోని భవనంలో హీరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కొనసాగుతున్నాయని 2016లో నవ్‌హీరా షేక్ వంద కేజీల బంగారం, రూ.10 లక్షల నగదు లాకర్‌లో భద్రపరిచారని, 2021 మార్చిలో నవ్‌హీరా షేక్ ఆఫీసుకు వెళ్లి చూడగా లాకర్‌లో ఉండాల్సిన బంగారం కనిపించలేదన్నారు. ఈ ఘటనపై కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. కోర్టు ఆదేశాల మేరకు కేసు నమోదు చేయాల్సిందిగా బంజారాహిల్స్ పోలీసులను ఆదేశించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అదానీపై ఈడీ, సీబీఐతో దాడి చేయించండి: గజ్జెల

పంజగుట్ట: ప్రధాని నరేంద్ర మోదీ ముందుగా అదానీపై ఈడీ, సీబీఐ, ఐటీ దాడులు చేయించి తర్వాత వేరే వారిపై చేయించాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం డిమాండ్ చేశారు. శనివారం ఆయన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఓరుగంటి వెంకటేశం గౌడ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. 2013లో అదానీ ఆస్తులు 900 కోట్లు ఉంటే, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ధనికుల జాబితాలో 3వ స్థానానికి వెళ్లాడని, అలాంటి వారిపై దాడులు చేయకుండా..వందల కోట్లు ఉన్న ఎలాంటి తప్పులు చేయనివారిపై దాడులు చేయించడం సరికాదన్నారు. మెడికల్ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యాయత్నం బాధాకరమని, ఈ ఘటనను కూడా రాజకీయం చేయాలని బీజేపీ నాయకులు చూడటం నీచమైన చర్యల అని అన్నారు. సమావేశంలో డాక్టర్ సంజీవ్ నాయక్, రవీందర్ నాయక్ పాల్గొన్నారు.

సౌత్ ఇండియా లెవెల్ బాడీ బిల్డింగ్ పోటీలు



విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

పంజగుట్ట: తెలంగాణ బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడలోని జయా గార్డెన్స్‌లో స్టీల్‌మెన్ క్లాసిక్ సౌత్ ఇండియా లెవెల్ బాడీ బిల్డింగ్ పోటీలు జరిగాయి. ఐదు రాష్ట్రాల నుంచి 300లకు పైగా బాడీబిల్డర్లు ఈ పోటీల్లో పాల్గొని మ్యూజిక్‌కు అనుగుణంగా విన్యాసాలు చేస్తూ తమ బాడీని ప్రదర్శించారు. సోమాజిగూడ మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎ.మహేష్ యాదవ్ సహకారంతో మిస్టర్ ఇండియా శివ, ఆర్.ఎస్.రాహుల్‌లు ఈ కార్యక్రమం నిర్వహించారు. బాడీబిల్డింగ్, క్లాసిక్ ఫిజిక్, మెన్స్ ఫిజిక్, జూనియర్ మెన్స్ ఫిజిక్, క్లాసిక్ ఫిజిక్ ఐదు విభాగాల్లో పోటీలు నిర్వహించి మొదటి, రెండవ, మూడవ బహుమతులు, నగదు పురస్కారం అందించారు. ఈ పోటీలు చూసేందుకు పెద్ద సంఖ్యలో జనం హాజరయ్యారు.

న్యాయవాది ఇంటి కబ్జాకు యత్నం

● అర్ధరాత్రి 70 మంది రౌడీలు ఇంట్లోకి చొరబడి బీభత్సం
● నిందితుల్లో కొందరి అరెస్టు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ రోడ్ నం. 5లోని ఉమెన్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో నివసిస్తున్న సుప్రీం కోర్టు న్యాయవాది విశ్వనాథరెడ్డి ఇంట్లోకి శుక్రవారం అర్ధరాత్రి 70 మంది భూకబ్జాదారులు, రౌడీలు చొరబడి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసి ఇంటిని కబ్జా చేసేందుకు యత్నించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఉమెన్ కో–ఆపరేటివ్ సొసైటీ ప్లాట్ నం.85, 86లో వెయ్యి గజాల స్థలం 1990 నుంచి సుప్రీం కోర్టు న్యాయవాది విశ్వనాథరెడ్డి, ఆయన భార్య సురేఖా రెడ్డి ముదిగంటి ఆధీనంలో ఉంది. ఇందులో ఇల్లు కట్టుకొని కొడుకు భరత సింహారెడ్డితో కలిసి ఉంటున్నారు. ప్రభుత్వానికి క్రమబద్ధీకరణ కోసం కూడా దరఖాస్తు చేసుకొని ఫీజు చెల్లించారు. అయితే పరమేశ్వర్‌రామ్ అనే విశ్రాంత గ్రూప్–1 అధికారి ఈ స్థలం తనదేనంటూ వాదిస్తూ అదే ప్రాంతంలో ఉండే ప్లాట్ నంబర్ 91కి చెందిన పత్రాలతో విశ్వనాథ్‌రెడ్డి ప్లాట్‌ను మరొకరికి డెవలప్‌మెంట్ అగ్రిమెంట్‌కు రూ.15 లక్షలు తీసుకొని ఇచ్చాడు. దీంతో సదరు వ్యక్తి అర్ధరాత్రి 70 మంది గూండాలను తీసుకొని కర్రలు, రాడ్లతో బీభత్సం సృష్టించి కారంపొడి పొట్లాలు చల్లుతూ వీరంగం సృష్టించాడు. దీంతో తీవ్ర భయభ్రాంతులకు గురైన వాచ్‌మెన్‌తో పాటు విశ్వనాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులు అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో డయల్ 100కు కాల్ చేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులను చూసి రౌడీల్లో కొందరు పారిపోగా, మరికొందరిని అదుపులోకి తీసుకొని విచారించారు. శనివారం బంజారాహిల్స్ ఏసీపీ శ్రీధర్, సీఐ రాజశేఖర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. నిందితులపై క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక సాయం అందజేత

బంజారాహిల్స్: అంబర్‌పేటలో కుక్కల దాడిలో మరణించిన నాలుగేళ్ల బాలుడు ప్రమోద్ కుటుంబానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు డాక్టర్ దిడ్డి సుధాకర్ రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. బాలుడి తండ్రి గంగాధర్ సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తుండగా, తల్లి జనప్రియ ఇళ్లలో పని చేస్తున్నది. కొడుకు మృతిని తట్టుకోలేక అపస్మారక స్థితిలోకి వెళ్లిన తల్లి కమలాపురి కాలనీలోని తన్వీర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నదని, ఈ పేద కుటుంబానికి దాతలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని దిడ్డి సుధాకర్ కోరారు. సాయం చేయదలచిన వారు బాలుడి తండ్రి గంగాధర్‌ను సంప్రదించాలన్నారు.